Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 31] AMARAVATI, FRIDAY, 26th SEPTEMBER, 2025.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 26th September, 2025.

## L. A. Bill No. 30 of 2025

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALISATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) ACT, 1994.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-sixth Year of the Republic of India as follows : -

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Act, 2025.
(2) It shall come into force with immediate effect.

Short Title and commencement.

**2.** In the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994, in sub-section (2) of section 4, after clause (h) the following clause shall be added, namely,-

Amendment of Section 4. Act NO.2 of 1994

"(i) to any appointment to be made in compliance with the decision of Council of Ministers vide Council Resolution No.210/2025, dated the 24th June, 2025.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Sri Saketh Sai Myneni, International Tennis Player, won a Gold Medal in Mixed Doubles and a Silver Medal in Men's Doubles in the Asian Games held at Incheon, South Korea, in 2014. He further secured two Gold Medals and two Silver Medals in the South Asian Games held in 2016 and 2019. In total, he has won 15 International Challenger Titles and 28 International Future Titles and was conferred with the Arjuna Award in 2017.

In recognition of his outstanding contribution to the field of sports, bringing laurels to the Country as well as to the State of Andhra Pradesh, it has been proposed to appoint him as Deputy Collector under Group-I Services in the Revenue Department under the Sports Category.

Accordingly, the Council of Ministers, vide Resolution C.R.No.210/ 2025, dated 24.06.2025, resolved to provide employment to him in the post of Deputy Collector (Group-I Services) in appreciation of his exemplary performance.

However, the provisions of the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) Act, 1994 (Act No. 2 of 1994) prohibit recruitment to any post in public service except in the manner prescribed under clauses (a) to (c) of sub-section (1) of Section 4, i.e., through the Public Service Commission, Selection Committee, or Employment Exchange.

Therefore, in order to give effect to the above Council Resolution, the Government has decided to suitably amend in sub-section (2) of Section 4 of the said Act.

The Bill is intended to achieve the above objective.

**PAYYAVULA KESHAV**
Minister for Finance and Planning,
Commercial Taxes & Legislative Affairs

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2025, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**PAYYAVULA KESHAV**
Minister for Finance and Planning,
Commercial Taxes & Legislative Affairs

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2025, సెప్టెంబరు నెల, 26వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2025లోని 30వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) (సవరణ) చట్టము, 2025 అని పేర్కొనవచ్చును.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ. 1994లోని 2వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (హెచ్) తరువాత ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా,-

"(ఐ) 2025, జూన్ 24వ తేదీగల మంత్రిమండలి తీర్మానము నెం. 210/2025 ద్వారా మంత్రిమండలి నిర్ణయమును పాటిస్తూ చేయబడునట్టి ఏదేని నియామకమునకు.".

## ఉద్దేశాలు - కారణాలు

అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు శ్రీ సాకేత్ సాయి మైనేని, 2014లో దక్షిణ కొరియాలోని ఇంచియాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం మరియు పురుషుల డబుల్స్‌లో రజత పతకం సాధించినాడు. ఇంకనూ అతను 2016 మరియు 2019లలో జరిగిన దక్షిణాసియా క్రీడలలో రెండు బంగారు పతకాలు మరియు రెండు రజత పతకాలను కూడా గెలుచుకున్నాడు, అతను మొత్తంగా 15 అంతర్జాతీయ ఛాలెంజర్ టైటిల్‌లను మరియు 28 అంతర్జాతీయ ఫ్యూచర్ టైటిల్‌లను సాధించినాడు మరియు 2017లో అర్జున్ అవార్డు కూడా ప్రదానం చేయబడినది.

క్రీడారంగంలో దేశానికి గౌరవాన్ని తెచ్చినందుకు అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతను అందించిన విశిష్ట సేవకు గుర్తింపుగా, క్రీడల కేటగిరీ క్రింద రెవెన్యూ శాఖలో గ్రూప్-I సర్వీసుల క్రింద డిప్యూటీ కలెక్టరుగా అతనిని నియమించాలని ప్రతిపాదించడమయింది.

తదనుసారముగా 24.06.2025వ తేదీ గల సి.ఆర్.నెం.210/2025 తీర్మానం ద్వారా ఆయన అత్యుత్తమ ప్రతిభను ప్రశంసిస్తూ డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్-I సర్వీసు) పోస్ట్‌లో అతనికి ఉద్యోగం కల్పించాలని మంత్రిమండలి తీర్మానించినది.

అయినప్పటికిని, ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) చట్టము, 1994 (1994లోని 2వ చట్టము)లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని (ఎ) నుండి (సి) వరకు గల ఖండములలో విహితపరచబడిన విధంగా, అనగా పబ్లిక్ సర్వీసు కమీషను, సెలక్షన్ కమిటీ లేదా ఉపాధి కల్పన కేంద్రం ద్వారా ఎంపికకు తప్ప ఏదేని పోస్టుకు ఏదేని పబ్లికు సర్వీసులో భర్తీని నిషేధిస్తున్నది.

అందువలన, పైన తెలిపిన కౌన్సిల్ తీర్మానమును అమలుపరచు నిమిత్తం, సదరు చట్టములోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)ను తగురీతిగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై లక్ష్యాన్ని సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

**పయ్యావుల కేశవ్**

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు) (సవరణ) బిల్లు, 2025ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**పయ్యావుల కేశవ్**
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**ప్రసన్న కుమార్ సూర్యదేవర**
ప్రధాన కార్యదర్శి, శాసన వ్యవస్థ.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.